కలం **నిఘా**

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 30 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 179, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జైల్లో నన్ను హింసించారు: కేజ్రీవాల్



చండీగఢ్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) ఆమ్ఆద్మీపార్టీ చీఫ్,ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు.హర్యానాలో జరిగిన బహిరంగ సభలో కేజ్రీవాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ' జైలులో నన్ను మానసికంగా, శారీరకంగా చిత్ర హింసలు పెట్టేందుకు ప్రయత్నించారు.నేను షుగర్ పేషేంట్‌ను. నాకు రోజుకు నాలుగు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం. జైలులో నాకు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అందకుండా చేశారు.అయితే వారికి తెలియని విషయం ఏంటంటే.వాళ్లు నన్ను ఏమీ చేయలేరు. ఎందుకంటే

..మిగతా 2లో

## మేడ్ ఇన్ ఇండియా... ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

మన్‌కి బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు



2



### మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే...

# కుటుంబంలో సంతోషం

**బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కోసం సుధారెడ్డి ఫౌండేషన్ పింక్ పవర్ రన్**

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర**

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్–2024 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ పై సుధారెడ్డి పౌండేషన్ అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమమని కొనియాడారు. మహిళ సాధికారత కోసం రాష్ట్ర అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్పై అవహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్ చాలా గొప్ప కార్యక్రమమని కొనియాడారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని సీఎం తెలిపారు. వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి పౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని

..మిగతా 2లో

### బామ్మర్ది బెదిరింపులకు...

# భయపడతామా!

## ఢిల్లీలోని బీజేపీ దోస్తులు సైతం రేవంత్‌ను కాపాడలేరు



అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని రేవంత్ ఉల్లంఘించారు

**బామ్మర్దితో నోటీసులు పంపించి మా నోళ్లను మూయలేరు**

**ముఖ్యమంత్రి రేవంత్ తన బామ్మర్దికి అమృతం పంచారు**

**మూసి ప్రక్షాళన పేరుతో పేదలకు విషం పంచుతున్నారు**

**శోదా కంపెనీ రెండేళ్లలో రెండు కోట్ల లాభం మాత్రమే సంపాదించారు**

**బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టారు**

**నీ ధనదాహానికి బలవుతున్న జీవితాలు లక్షల్లో ఉన్నాయి**

**రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్**

హైదరాబాద్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే

..మిగతా 2లో

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం



**కన్సల్టేటివ్ ఫోరం చైర్మన్‌గా నారా లోకేశ్**

విజయవాడ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పెట్టుబడిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ ఉమ్మడి భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ పరిశ్రమల శాఖ జీవో నెంబర్ 58ని విడుదల చేసింది. విజయవాడలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సదస్సులో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. పెట్టుబడిదారులు నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులు కోరారు. దీంతో వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ మధ్య కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసి ఇచ్చిన మాటను మంత్రి నిలబెట్టుకున్నారు. ప్రాథమికంగా

..మిగతా 2లో

### ఏచూరి స్థానంలో ప్రకాశ్ కారత్‌కు

## సీపీఎం పగ్గాలు



న్యూఢిల్లీ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) అతి వాద నేత ప్రకాశ్ కారత్‌కు సీపీఎం పగ్గాలు తిగిరి అప్పగించినట్లు తెలుస్తున్నది. ఇటీవల సీపీఎం ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి

..మిగతా 2లో



2

### ప్రభుత్వ భూమిని...

## అంగుళమైనా కబ్జా కానివ్వం

**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహశీల్దార్లతో మంత్రి పొంగులేటి సమావేశం**



## ఖర్గేకు అస్వస్థత


**స్టేజ్‌పై మాట్లాడుతూ అదుపుతప్పి పడబోయారు**

కాశ్మీర్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని కరువా జిల్లాలో ఆదివారం ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన అదుపు తప్పి పడపోబోయారు. దీంతో

..మిగతా 2లో

# వరద బాధితులకు 569 కోట్లు జమ

**వరద బాధితులకు సాయం చేసిన వారితో నేడు చంద్రబాబు సమావేశం**



విజయవాడ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) వరద సాయం కార్యక్రమంలో భాగస్వాములు అయిన వారితో సోమవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. వరద సాయంలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేసిన అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపనున్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజల అకౌంట్లకు పరిహారం సాయాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఆస్తి, పంట నష్టం కింద 4 లక్షల మందికి 602 కోట్ల రూపాయల పరిహారం చెల్లింపునకు ప్రభుత్వ నిర్ణయించింది. ఇప్పటివరకు ప్రజల అకౌంట్లలో 569 కోట్లు జమ అయిన్నట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ అకౌంట్‌లు యాక్టివ్‌గా లేకపోవడం వంటి కారణాలతో పరిహారం పెండింగ్‌లో ఉన్నవారికి సోమవారం నాటికి చెల్లింపులు పూర్తికానున్నాయి. దాదాపు

..మిగతా 2లో



### పేదల పేరుతో

## బిల్డర్ల దందా

**మూసీనదికి పునర్వైభవం తెచ్చి తీరుతాం**

**మీ మేధస్సు తెలుగువారికి ఉపయోగపడాలి**

**యూఎస్ మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రాంలో డిప్యూటీ సీఎం**

2

## సునీతా విలియమ్స్‌ను భూమికి తెచ్చేందుకు వెళ్లిన నౌక





2

### మెట్ల మార్గంలో

## చిరుత కలకలం

**మళ్లీ చూసినట్లు చెబుతున్న భక్తులు**



తిరుమల సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) అసలే చిరుత సంచారంతో కోనసీమ, కాకినాడ జిల్లాల ప్రజలు కొన్నిరోజుల నుంచి భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో తిరుమల క్షేత్రంలోనూ పులి సంచారంతో శ్రీవారి భక్తుల్లో ఆందోళన నెలకొంది. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో మళ్లీ చిరుతను సంచరించడం కొందరు భక్తులు గమనించారు. ఈ విషయంపై టీటీడీ భద్రతా సిబ్బందికి భక్తులు సమాచారం అందించారు. తిరుమల శ్రీవారి మెట్టు వద్ద ఉన్న కంట్రోల్ రూమ్ దగ్గరకు రాత్రివేళ వచ్చిన చిరుత కుక్కలను తరిమింది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. అయితే చిరుత సంచారంపై భక్తులు చెప్పగానే సెక్యూరిటీ గార్డు భయంతో కంట్రోల్ రూమ్ లోకి వెళ్లి తాళాలు వేసుకున్నారని సమాచారం. సెక్యూరిటీ గార్డు సైతం ఉదయం టీటీడీ అధికారులకు, అటవీ అధికారులకు చిరుత సమచారంపై సమాచారం ఇచ్చారు. వన్య మృగాల కదలికలు గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడానికి టీటీడీ అటవీ శాఖ చర్యలు చేపట్టింది.

**గతంలోనూ చిరుతల సంచారంతో టీటీడీ అధికారులు అలర్ట్**

తిరుమలలో మరోసారి చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గతంలో అలిపిరి కాలిబాట మార్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సమీపంలో కొన్ని చిరుతపులను అటవీశాఖ అధికారులు బంధించడం తెలిసిందే. తల్లిదండ్రులతో కలిసి స్వామి వారి దర్శనానికి వెళ్తున్న ఓ బాలుడిపై దాడి చేశాయి. ఓ సందర్భంలో అయితే చిన్నారిని లాక్కెళ్లి దాడిచేయగా చనిపోవడం భక్తులకు ఆందోళనకు గురిచేసింది. దాంతో తిరుమలలో భక్తులు గుంపులుగా

..మిగతా 2లో



## ప్రభుత్వ భూమిని... అంగుళమైనా కబ్జా కానివ్వం

హైదరాబాద్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహసీల్దార్ల తో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలాగ పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని అంతే కాకుండా అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ ముఖాముఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. అంతే కాకుండా రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణ లోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం ఆలోచిస్తుందని, ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా మీరు ప్రజలకు సేవలందరిచాలని మంత్రి తెలిపారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు, రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్‌ఓఆర్ చట్టాల రూపకల్పనను చేసారని మంత్రి అన్నారు. ఇక్కడ ఉన్నవారందరు ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని రైతుల సమస్యలు మీకందరికి తెలుసన్నారు. రెవెన్యూ శాఖలలో ఎంత నిజాయితీగా పనిచేసిన కూడా నిందలు తప్పవని అంతరాత్మను సాక్షిగా పెట్టుకొని పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌళిక వసతులు, ఫర్నీచర్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయిన మీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో మీరు ముఖ్య భూమిక వహిస్తున్నారని అభినందించారు. అందుకనుగుణంగా మీ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో గాని ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

రెండేళ్ల కాలపరిమితితో ఈ ఫోరం పనిచేయనుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించనుంది. ఆర్టీజీఎస్ మంత్రిగా ఉన్న లోకేశ్ ఈ ఫోరం ఛైర్మన్ గా వ్యవహరించనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య ఆర్టీజీఎస్ సమన్వయం చేయనుంది. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం, పారిశ్రామికవేత్తలకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కోసం ఇప్పటికే ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డును ప్రభుత్వం పునరుద్ధరించింది. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.



## ఏచూరి స్థానంలో... ప్రకాశ్ కారత్‌కు సీపీఎం పగ్గాలు

మొదటి పేజీ తరువాయి...

అనారోగ్యంతో మరణించడంతో ఆ పదవికి నేతను ఎన్నుకోవాల్సి వచ్చింది. సాధారణంగా సీపీఎంలో మూడేండ్లకోసారి జరిగే పార్టీ జాతీయ మహాసభలో ప్రధాన కార్యదర్శిని ఎన్నుకుంటారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరిగే పార్టీ మహాసభలో పూర్తిస్థాయి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే వరకూ పార్టీకి సారథ్యం వహించాల్సిందిగా సీపీఎం పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ ప్రకాశ్ కారత్ ను కోరినట్లు తెలుస్తున్నది. శుక్ర, శనివారాల్లో సీపీఎం పోలిట్ బ్యూరో, ఆదివారం కేంద్ర కమిటీ సమావేశం జరిగాయి. ప్రస్తుతానికి ఎటువంటి మార్పుల్లేవని సీపీఎం వర్గాలు తెలిపాయి. లౌకిక శక్తులను ఏకం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహంపై తాము పోలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ సమావేశాల్లో చర్చించామని ఆ నేత చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న హర్యానాలో ఇండియా కూటమిలో భాగంగా పోటీ చేస్తోంది. త్వరలో జరిగే మహారాష్ట్ర, జారండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని ఆ నేత అన్నారు.

## ఖర్గేకు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

అక్కడున్న నేతలు ఖర్గేను పట్టుకున్నారు. వెంటనే నీరు తాగించారు. అయినప్పటికీ ఆయన ప్రసంగాన్ని మాత్రం ఆపలేదు. పార్టీ నేతలు ఆయనను పట్టుకుని నిలబడి ఉండగా ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వెంటనే పార్టీ అగ్రనాయకత్వం జమ్ముకశ్మీర్ నేతలను అప్రమత్తంగా ఉండమని సూచించింది. అనంతరం కరువా ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం పార్టీ నాయకులు ఖర్గేని తీసుకెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు– బీపీ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో మల్లికార్జున ఖర్గే ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో వెల్లడించారు.

# బామ్మర్ది బెదిరింపులకు... భయపడతామా!

మొదటి పేజీ తరువాయి...

లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు. నీ ధనదాహానికి బలవుతున్న జీవితాలు లక్షల్లో ఉన్నయ్ చీప్ మినిష్టర్ అంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కోటి 50 లక్షలకోట్ల మూసి ధన దాహానికి నగరంలో లక్షల జీవితాలో బలవుతున్నాయ్ మిస్టర్ చీప్ మినిష్టర్ అంటూ సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం గుండెలు పగిలి, గూళ్లు చెదిరి ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటిపెద్దల శాపనార్థాలతో నగరం రోధిస్తుందన్నారు. రెక్కలు, ముక్కలు చేసి కలల కుటీరాలను



నిర్మించి కన్న బిడ్డలకు ఇవ్వలేకపోతున్నా అని ఒక తల్లి.. అమ్మలాంటి ఇల్లు వదిలి వేరే దిక్కు ఎలా పోతాం అంటూ మరో తండ్రి గుండెలు బాదుకుంటున్నారన్నారు. ఆడబిడ్డకు కట్నంగా ఇచ్చే ఇల్లు కూలుస్తారేమో అని ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న చేసుకుందని. భార్య కడుపుతో ఉన్నా కనికరించరా అంటూ భర్త ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడన్నారు. నాడు రైతుల ప్రయోజనం కోసం 30 వేల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 20 కార్లతో రైతులను రెచ్చగొడుతూ శవాలపై పేలాలు ఏరుకున్న సన్నాసి ఇప్పుడు ఎక్కడ పన్నావ్ అంటూ ధ్వజమెత్తారు. నాడు అలా నేడు ఇలా.. నీ అవసరానికి ఎంత నీచానికైనా తెగిస్తావ్ అని మరోమారు నిరూపించావ్ అంటూ ఘాటుగా స్పందించారు. మహా నగర ప్రజలు అధైర్యపడొద్దు ఇప్పుడు జరుగుతున్న ఈ ధ్వంసంలో తొందరపడి మీ ప్రాణాలను బలితీసుకోవద్దన్నారు. న్యాయ స్థానాలు ఉన్నాయని, మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ, తాము ఉన్నామని ఫేస్‌బుక్ వేదికగా ప్రకటించారు. ఇదిలా ఉండగా.. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ కోలుకున్నారు. సోమవారం నుంచి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించ నున్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే... కుటుంబంలో సంతోషం

మొదటి పేజీ తరువాయి...

ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కె,10కె రన్లో గెలుపొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.

**పింక్ పవర్ రన్ ను ప్రారంభించిన దామోదర రాజనర్సింహ**

ఎం.ఇ.ఐ.ఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమైన మారథాన్ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ పరుగు నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా




కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు.

## వరద బాధితులకు 569 కోట్లు జమ

మొదటి పేజీ తరువాయి...

మూడున్నర వేల మందికి బౌన్స్ అయ్యి డబ్బులు వెనక్కి వచ్చాయి. ఇందుకు కారణం బాధితులు ఇచ్చిన బ్యాంక్ ఖాతాలు యాక్టివ్‌లో లేవని తేలింది. వాడుకలో ఉన్న బ్యాంక్ ఖాతాలు వారు అందచేస్తే వెంటనే పరిహారం పడేలా ముఖ్యమంత్రి కార్యాలయం బాధ్యత తీసుకుంది. ప్రభుత్వమే అందరికీ ఫోన్లు చేసి మరీ వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాలు ఇమ్మని ఇప్పటికే అడుగుతోంది. రేపటికి అన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సీఎం యోచిస్తున్నారు. వరద విపత్తు సమయంలో సీఎం చంద్రబాబు పాలనా దక్షత బహిర్గతమైందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వరద బాధితులకు యావత్తు ప్రభుత్వ యంత్రాంగాన్ని బాసటగా నిలిచేలా చేశారని ప్రశంసించారు. విపత్తు జరిగిన 12 రోజుల్లోనే ఆఖరి బాధితుడికి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి మనోహర్ తెలిపారు. విజయవాడ నోవోటెల్ హోటల్‌లో వరుణ్ గ్రూప్ వరద బాధిత ఉద్యోగులకు కోటి రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే బోండా ఉమ మాట్లాడుతూ ముంపు పోయేంత వరకు చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ బాధితులకు భరోసాగా నిలిచారన్నారు. మొదటి అంతస్తులో బాధితులకు పాతిక వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వడం చరిత్రలో మొదటిసారని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఒకే రోజు 36 సెంటీమీటర్ల వర్షం విజయవాడలో కురిసిందని, 2014లో అప్పటి సీఎం చంద్రబాబు చొరవతో 60 శాతం కృష్ణా రక్షణ గోడ కట్టడంతో కృష్ణ లంకకు ముంపు తప్పిందన్నారు. విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వరుణ్ గ్రూపు స్ఫూర్తితో ముంపుతో అవస్థలు పడిన పోలీసులు, హోంగార్డుల కుటుంబాలకు సాయం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వరణ్ గ్రూపు సంస్థల ఛైర్మన్ ప్రభుకిషోర్ మాట్లాడుతూ తమ ఉద్యోగులకు కష్టకాలంలో సంస్థ ఎప్పుడూ తోడుగా ఉంటుందన్నారు.

## పేదల పేరుతో బిల్డర్ల దందా

హైదరాబాద్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చూసిన ఏకపక్ష, నియంతృత్వ పాలనకు భిన్నంగా పూర్తి ప్రజాస్వామికమైన పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన జరుగుతోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తన అధికారిక విదేశీ పర్యటనలో భాగం గా ఆదివారం సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అభివృద్ధి, స్వేచ్ఛ ప్రధాన అంశాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని, అమెరికాలోని తెలుగువారి మేథస్సు ఉభయ తెలుగు రాష్ట్రాల వికాసానికి దోహదపడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. హైదరాబాద్ అంటే ఒకప్పుడు రాక్స్, లేక్స్, పార్కులు గుర్తుకొచ్చేవని, మారిన పరిస్థితుల్లో అవన్నీ మాయమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల కాలంలోనే తెలంగాణలో వందల చెరువులు మాయమయ్యాయని, పట్టణ, నగర ప్రాంతాల్లో నదీ గర్భంలో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని, ఇకనైనా ఆ పని ఆపకపోతే భవిష్యత్తు తరాలు ప్రమాదంలో పడకతప్పదన్నారు. హైదరాబాద్‌లోని లేక్స్ మాయమైతే, ఇటీవల వరదల ధాటికి విజయవాడ ఎలా విలవిలలాడిందో అలాంటి పరిస్థితే వస్తుందని వివరించారు. జలవనరుల సంరక్షణ, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ ఆస్తులను సంరక్షించటం తాము చేస్తున్న ప్రయత్నాలను కొందరు రాజకీయం చేయటం దురదృష్టకరమన్నారు. మూసీ ప్రక్షాళన చేపట్టి, ఆ నదికి తిరిగి పునరుజ్జీవాన్ని తేవటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ధన, ప్రాణ, ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అందులో భాగంగా చెరువులను రక్షించి, భవిష్యత్తు తరాలకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు



చేపటినట్లు చెప్పారు. మూసీ నదిలో మంచినీరు పారించడం, పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం వాటిని వినియోగిస్తామన్నారు. హైదరాబాద్‌లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు పేదలను అడ్డుపెట్టుకుని భవన నిర్మాణాలు చేస్తున్నారని, హైడ్రా దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా, పేదలను తెరమీదికి తీసుకొచ్చి నానా యాగీ చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అందులో భాగంగానే హైడ్రా తన పని తాను చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హిజ్బొల్లా చీఫ్ హత్యను సమర్ధించిన అమెరికా

**నస్రల్లా మృతిపై ఐరాసకు ఇరాన్**

న్యూయార్క్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్): లెబనాన్‌పై ఇజ్రాయేల్ దాడుల్లో హెజ్బొల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా హతమయ్యారు. బీరుట్‌లో తాము జరిపిన శక్తివంతమైన వైమానిక దాడిలో నస్రల్లా మృతిచెందినట్టు ఇజ్రాయేల్ సైన్యం ప్రకటించింది. దీనిని హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థ కూడా ధ్రువీకరించింది. ఈ క్రమంలో లెబనాన్ సహా పశ్చిమాసియాలో తక్షణమే ఇజ్రాయేల్ దాడులు నిలిపివేసేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం కావాలని ఇరాన్ కోరింది. అయితే, నస్రల్లా హత్యను సమర్థించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇది సరైన చర్య అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గతేడాది గాజాపై ఇజ్రాయేల్ మొదలైన యుద్ధం ప్రారంభంలోనే నస్రల్లాను అంతం చేసే ఆపరేషన్ ప్రారంభమైందని జో బైడెన్ పేర్కొన్నారు. హెజ్బొల్లా, హమాస్ వంటి ఇరాన్ మద్దతుగల ఉగ్రవాద గ్రూపులకు వ్యతిరేకంగా యుద్ధం చేస్తోన్న ఇజ్రాయేల్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. నస్రల్లా ఆధ్వర్యంలో హెజ్బొల్లా కారణంగా వేలాది మంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోయారని బైడెన్ తెలిపారు. యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి పశ్చిమాసియాలో అమెరికా సైన్యాల భద్రతను మరింత మెరుగుపరచాలని రక్షణ కార్యదర్శికి ఆదేశించినట్లు బైడెన్ చెప్పారు. మరోవైపు, బీరుట్‌లో పరిస్థితుల నేపథ్యంలో దౌత్యవేత్తల కుటుంబసభ్యులు, అమెరికా పౌరులు ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ కోరింది. హెజ్బొల్లా కమాండర్‌లను హతమార్చడం వల్ల ఆ గ్రూప్‌ను అణచివేయలేరని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అన్నారు. నస్రల్లా మృతిపై ఆయన బహిరంగంగా సంతాపాన్ని ప్రకటించడం గమనార్హం. ఇజ్రాయేల్ చర్యలపై ఐరాస భద్రతా మండలి సమావేశం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తమ దౌత్య కార్యాలయాలు, ప్రతినిధులపై ఎలాంటి దాడులకు పాల్పడినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

"ఇరాన్ జాతీయ, భద్రతా ప్రయోజనాల కోసం ప్రతికార చర్య తీసుకోవడానికి అంతర్జాతీయ చట్టం ప్రకారం తన స్వాభావిక హక్కులను వినియోగించుకునే విషయంలో వెనుకాడదు' అని ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ స్పష్టం చేశారు. అటు, పాలస్తీనాకు మద్దతుగా నిలవడంతో పాటు శత్రువుపై యుద్ధం కొనసాగిస్తామని హెజ్బొల్లా ప్రకటించింది.

అటు, హెజ్బొల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా మృతిపై ఇజ్రాయేల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. నస్రల్లాను హతమార్చడంతో ఇజ్రాయేల్ లెక్క సరిచేసిందని ఆయన పేర్కొన్నారు. నస్రల్లా హత్య ఇజ్రాయేల్‌కు ఓ చరిత్రాత్మక మలుపుగా అభివర్ణించిన ఆయన అనేక మంది ఇజ్రాయేల్, అమెరికా, ఫ్రెంచ్ పౌరుల హత్యలకు కారణమైన హంతకుడని అన్నారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఇజ్రాయేల్ జరిపిన దాడుల్లో 1000 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేల మంది గాయపడ్డారు.



## మేడ్ ఇన్ ఇండియా... ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

**మన్‌కి బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తన రేడియో కార్యక్రమంలో మన్ కీ బాత్‌లో ప్రసంగించారు. ఇది 'మన్ కీ బాత్ 114వ ఎపిసోడ్. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ రేడియో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకుంది. నీటి సంరక్షణ కోసం మహిళా రైతులు చేస్తున్న సహకారాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. రానున్న పండుగల సందర్భంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి నెలా లేఖలు, సూచనలు పంపుతున్న అసంఖ్యాక ప్రజలకు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని వారాలుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాకాలం 'జల సంరక్షణ' ఎంత ముఖ్యమో మనకు గుర్తు చేస్తుందన్నారు. ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవ 'క్రియేట్ ఇన్ ఇండియా' చేస్తోందని ఆయన ప్రశంసించారు. మన అమూల్యమైన వారసత్వం గురించి మనం గర్వపడాలని చెబుతూ, పురాతన యూ ఎస్ కళాఖండాలను స్వదేశానికి రప్పించిన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. మన వారసత్వం గురించి మనమందరం చాలా గర్విస్తున్నాము. నేను ఎప్పుడూ 'వికాస్ భీ, విరాసత్ భీ' అంటుంటాను. "మన పురాతన కళాఖండాలను యుఎస్‌కు తిరిగి ఇవ్వడం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి" అని ఆయన చెప్పారు. రాబోయే పండుగలకు ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగ సందర్భంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. మట్టితో తయారు చేసిన దీపాలను కొనుగోలు చేయడం వల్ల స్థానిక వ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు.

## జైల్లో నన్ను హింసించారు: కేజ్రీవాల్

మొదటి పేజీ తరువాయి...

నేను హర్యానా బిడ్డను'అని కేజ్రీవాల్ అన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో ఐదు నెలలు జైలులో గడిపిన తర్వాత కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన సెప్టెంబర్ 13న తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ ప్రజలు మళ్లీ ఆమ్‌ఆద్మీపార్టీకి అధికారం ఇస్తేనే తాను సీఎం పదవి తీసుకుంటానని తెలిపారు.

## సునీతా విలియమ్స్‌ను భూమికి తెచ్చేందుకు వెళ్లిన నౌక

న్యూయార్క్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్) సెప్టెంబర్ 29 : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి వ్యోమగామి సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్‌మోర్‌లను తీసుకొచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కేప్ కెనవరాల్ నుంచి ఎలాన్ మస్క్ సంస్థ స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఆదివారం నింగిలోకి దూసుకెళ్లింది. ఐఎస్ఎస్‌లో కొద్ది నెలలుగా చిక్కుకున్న సునీత్ విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను తీసుకొచ్చేందుకు స్పేస్‌ఎక్స్ రాకెట్ బయలుదేరిందని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా వెల్లడించింది. వ్యోమనౌకలో ఇద్దరు వ్యోమగాములు వెళ్లారని, మరో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపింది. తిరుగు ప్రయాణంలో ఐఎస్ఎస్ నుంచి విలియమ్స్, విల్‌మోర్‌లను తీసుకురానున్నారని తెలిపింది. నాసా వ్యోమగామి నిక్ హేగ్, రష్యాకు చెందిన కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్‌లు, సునీత విలియమ్స్, బారీ బుచ్ విల్‌మోర్‌లకు అవసరమైన సరుకులతో ఆకాశంలోకి వెళ్లారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీతా, విల్‌మోర్‌లను తిరిగి భూమి మీదకు తీసుకురావాలని భావిస్తున్నారు. బోయింగ్ కంపెనీ రూపొందించిన స్టార్‌లైనర్ అనే వ్యోమనౌకలో సునీతా, విల్‌మోర్‌లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈ వ్యోమనౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు చేరుకోవడానికి ముందే అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడం లాంటి సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో8 రోజుల్లో వెనక్కి రావాల్సిన వ్యోమగాములు నెలల తరబడి ఐఎస్ఎస్‌లో చిక్కుకపోయారు. ప్రొపల్షన్ వ్యవస్థలో లోపాన్ని సవరించి వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా అనేక ప్రయత్నాలు చేసింది. స్టార్‌లైనర్ ద్వారా 2, 3 సార్లు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. దీంతో ఫలితంగా నాసా, ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ సాయం తీసుకోవాల్సి వచ్చింది.

## మెట్ల మార్గంలో చిరుత కలకలం

మొదటి పేజీ తరువాయి...

వెళ్లాలని టీటీడీ సూచించింది. భక్తులకు మనోధైర్యం కోసం కర్రలను సైతం టీటీడీ ఇచ్చింది. కొన్ని వేళల్లో తిరుమలలో చిన్నారుల ప్రవేశంపై సైతం కొత్త రూల్స్ తీసుకొచ్చారు. శ్రీవారి మెట్టు మార్గం, అలిపిరి కాలిబాట, ఘాట్ రోడ్డుల్లో చిరుత పులి సంచారం భక్తులతో పాటు టీటీడీని కలవర పెడుతోంది. ముఖ్యంగా కాలిబాట మార్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుతల సంచారం ఎక్కువగా గుర్తించారు. కాలిబాట మార్గంలో తిరుమలకు వెళ్లాలంటేనే భక్తులు భయపడి పోయారు. గతంలో చిరుతల సంచారంతో టీటీడీ అధికారులు మధ్యాహ్నం 2 గంటల వరకే చిన్నపిల్లలను నడక మార్గంలో అనుమతించేలా చర్యలు చేపట్టారు. ఏడో మైలురాయి నుంచి గాలిగోపురం వరకూ హై అలర్ట్ జోన్‌గా ప్రకటించి భక్తులకు జాగ్రత్తలు చెప్పారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

### మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో ప్రత్యేక కృషి చేస్తానని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, పంటల ఉత్పత్తుల క్రయ, విక్రయాలతో పాటు రైతులకు సేవలందించడం కోసం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ల అభివృద్ధికి నిధుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నదని అన్నారు. మార్కెట్ అభివృద్ధితోపాటు రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## నేడు మీ కోసం సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ సెప్టెంబరు 30 వ తేదీన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. సెప్టెంబరు 30 సోమవారం "పిజిఆర్ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్, మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజనల్, మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని ఆ ప్రకటనలో తెలియ చేశారు.

## ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపిపై బదిలీ వేటు

**ఉప్పల్ సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ అవినీతి పాల్పడుతున్న ఆరోపణలు అధికంగా రావడంతో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అధిష్టాన పార్టీకి చెందిన ఓ నేత అధిష్టాన వర్గానికి ఫిర్యాదు చేశారు. వెంకటరమణ బదిలీ గాగా ఆ స్థానంలో విజయలక్ష్మి ఉప్పల్ కు వచ్చారు. వెంకటరమణను బదిలీ చేయాలని బీస్మించుకు కూర్చోవడంతో ఎట్టకేలకు బదిలీ చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారుల పనితీరును అధిష్టాన వర్గం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారుల పనితీరును ఎప్పటికప్పటికీ ఆ నేత అధిష్టాన వర్గానికి సమాచారం అందిస్తున్నారు.

## రాజంపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రాజంపేట, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** రాజంపేట లోని ఉర్దూ జిల్లా పరిషత్ హైస్కూల్ యందు ఆదివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శాంతిరాం ఐ హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు నూరు మందికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. కంటి శుక్లముల జబ్బుకు సంబంధించి అర్హులైన వారిని శాంతిరాం ఐ హాస్పిటల్ వారి వాహనములో ఉచితంగా కర్నూలులో ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. శుక్లము ఆపరేషన్ కు అర్హులైన వారు తమ వెంట ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలసి ఉంది అని వివరించారు. రోగి వెంట రెండు జతల బట్టలు, బెడ్ సీటు తీసుకుని రావాలని ఈ సందర్భంగా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గ అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యంపేట నియోజకవర్గ ఎమ్ హెచ్ పి ఎస్. అధ్యక్షులు గుల్జారు బాషా మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమన్నారు, మన శరీరంలోని అవయవాలన్నిటి కంటే శ్రేష్టమైనది ఉన్నతమైనది కళ్ళు అని ఆయన తెలిపారు. కంటి శుక్లములు కంటిలోని జబ్బులు సరైన టైంలో సరైన చికిత్స ముందుగా చేయించుకుంటే కళ్ళు పదిలంగా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ కమల్ బుజ్జి, కడప అబ్దుల్ రజాక్, షేక్ జాబీద్, జెడ్పి ఉర్దూ ఉన్నత పాఠశాల కో ఆప్టెడ్ మెంబర్ షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తూప్రాన్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణంలోని మమత ఫంక్షన్ హాల్ లో తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1996-1997 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తూప్రాన్ పట్టణ నర్సాపూర్ రోడ్ లోనీ మమత ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. సుమారు ఈఆత్మీయ సమ్మేళనానికి 85 మంది పూర్వ విద్యార్థుల హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అను భూతి పొందారు.

# వైభవంగా వినాయకుడి నూతన రథం ఊరేగింపు

### ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి



**రాజానగరం, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో శ్రీరంగంపట్నం గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని,కళల సంస్కృతికి నిలయమైన ఈ గ్రామంలో ప్రతినిత్యం ఏదో పండగను ఈ గ్రామంలో గ్రామస్తులు నిర్వహించుకోవడం జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఆదివారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం నందు గౌరీ సెంటర్లో కొలువై ఉన్న శ్రీ వినాయకుడి నూతన రథం ప్రారంభోత్సవం సందర్భంగా రథ సేవా కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా తయారు చేసిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహా లను వేదమంత్రోచ్ఛ రణల మధ్య గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని నూతన రథానికి కొబ్బరికాయ కొట్టి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను సత్కరించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన వినాయకుడి నూతన రథం ప్రారంభోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కొందరు దాతలు, గ్రామస్తులు సహకారంతో సుమారు 18 లక్షల రూపాయల వ్యయంతో నూతన రథాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. స్వామివారి కరుణా కటాక్షాలతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరిశెట్టి అప్పలస్వామి, సూరిశెట్టి కుటుంబరావు,దాడి వీరబాబు, కోయిడాల నానాజీ, భద్రం,అప్పన్న దొర,అప్పల రాజు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు పీఆర్టీయు నూతన కార్యవర్గం





**పెబ్బేరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వనపర్తి జిల్లా ఎన్నికల ప్రతినిధి రామచంద్రుడు ఆధ్వర్యంలో పీఆర్టీయూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి జిల్లా పీఆర్టీయూ అధ్యక్షులు వర ప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పీఆర్టీయు తెలంగాణ పెబ్బేర్ మండల నూతన కమిటీకి అధ్యక్షులుగా దాసరి చిన్న రాములు, ప్రధాన కార్యదర్శిగా బొల్లరి దుర్గాప్రసాద్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన అధ్యక్షులు దాసరి చిన్న రాములు మాట్లాడుతూ పెబ్బేరు మండలంలోని ఉపాధ్యాయులకు సేవ చేయడం కోసం నా వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం,ఉపాధ్యాయ సమస్యలపై ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని, తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరప్రసాద్,వనపర్తి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, పెబ్బేరు మండల మాజీ అధ్యక్షులు దొడ్ల దయానంద్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ నాయుడు, చిన్నంబావి మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, శ్రీనివాసులు, రాఘవేంద్రసాగర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అభివృద్ధికి నిధుల ప్రవాహం

- ఏడు కోట్ల నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్



**ఉప్పల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్‌కు మరొకసారి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా అభివృద్ధి పనులకు రూ. 7 కోట్ల నిధులొచ్చాయి. డివిజన్‌లోని సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి డివిజన్‌లో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల గురించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోనే భారీగా మంజూరయ్యాయి. కార్పొరేటర్‌గా, డివిజన్ ప్రజల తరుపున సీఎం కు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. నిధులు మంజూరు వివరాలను కార్పొరేటర్ వివరించారు. డివిజన్‌లోని సూర్యనగర్‌కాలనీ, శ్రీరామాకాలనీ, లక్ష్మారెడ్డికాలనీ, శేషసాయినగర్, సౌత్ స్వరూప్‌నగర్, స్వరూప్‌నగర్ కాలనీలకు రూ. 2.08 కోట్లలతో సీసీ రోడ్లకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. శేషసాయినగర్–ఉప్పల్ నల్లచెరువు వరకు నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 1.95 కోట్ల నిధులు, టీవీకాలనీ(శ్రీరమణపురం)లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 90 లక్షల నిధులు,సత్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 1.86 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని కార్పొరేటర్ వివరించారు.

# ఉప్పల్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శిగా పెద్ద స్వామి




**ఉప్పల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ ట్రేడ్ యూనియన్ శాఖ మహాసభ ఉప్పల్ లోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా బి.పెద్ద స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శి జె. వెంకన్న తెలియజేశారు. ఈ సందర్భంగా జె. వెంకన్న, శాఖ కార్యదర్శి బి. పెద్ద స్వామి లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలను ఇచ్చిందని ముఖ్యంగా ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గృహ లక్ష్మీ పథకం, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు 2500 రూపాయలు, తులం బంగారం అనేక పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. చాలామంది ప్రజలకు ఈ పథకాలు అమలు కాలేదని వెంటనే ప్రభుత్వం అమలు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసిందని,43 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికులను పొట్టలు కొడుతున్నదని ప్రభుత్వాలు కార్మిక ప్రజల పక్షపాతిగా ఉండాలని పేర్కొన్నారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పద్మ, కృష్ణ, ఎల్లయ్య, పర్వతాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి





### కౌన్సిలర్ ఓరుగంటి సుజాత గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వార్డులోని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ ఓరుగంటి సుజాత గౌడ్ అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు 21 వార్డులో ఆదివారం శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ నుండి బృందావన్ నగర్ కాలనీ వరకు రూ .16 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం , రూ. 3 లక్షలతో బృందావన్ నగర్ కాలనీలో పార్కు స్థలాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఫెన్సింగ్ ఏర్పాటు పనులతో పాటు శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ బృందావన నగర్ కాలనీలలో ప్రజలకు గల లో వోల్టేజ్ సమస్యను తీర్చడానికి కాలనీలో ఏర్పాటు చేసిన 160 కేవి కొత్త ట్రాన్స్ఫార్మర్ ను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వార్డు కౌన్సిలర్ ఓరుగంటి సుజాత గౌడ్ కాలనీ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసారం బాల్ రెడ్డి ఓరుగంటి కొండల్ గౌడ్ జోర్క శ్రీరాములు బద్దం శ్రీకాంత్ రెడ్డి, బద్దం రాజశేఖర్ రెడ్డి, ఎండి సయ్యద్, శంకర్ యాదవ్, లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ జగన్ ప్రసాద్, బృందావన కాలనీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి వివిధ కాలనీ పెద్దలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పరమేశ్వర్ రెడ్డి ని అతని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

*–ఉప్పల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):*

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

### ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** శేరిలింగం పల్లి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో సొసైటీ ఆఫీస్ భవన సముదాయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప సొసైటీ ఆఫీస్ భవనంను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆఫీస్ భవనంలో సమావేశాలు, సభలు,చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,అయ్యప్ప సొసైటీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి,సెక్రటరీ కేవి రావు, వైస్ ప్రెసిడెంట్ డివి రత్నం, ట్రెజరర్ ఎంవివికె ప్రసాద్, ట్రెజరర్ ఎస్ కె వి తిరుపతి రాజు, కమిటీ మెంబర్లు భవాని,పద్మజ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన భరతనాట్య ప్రదర్శన



**ఉప్పల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నర్తనం ఆర్ట్స్ గురువర్యులు కుమారి వర్షిణి శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, గజవదన బేడువే,అలరిపు, ఆనంద నర్తన గణపతిమ్, షడాక్షరం, భో శంభో, బ్రహ్మమొక్కటే,మహిషాసుర మర్దిని మొదలైన అంశాలను ప్రణవి, నవ్య, చారులత, సంజీవని, వైభవి, ఆర్య, గౌతమి, మనస్విని, భువనకృతి, అక్షర, ఆజ్ఞ, శ్రీవాణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బాబానగర్ లో కాంగ్రెస్ నేతల పర్యటన

### మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**మల్లాపూర్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్లాపూర్ ఐదో వార్డు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ పేర్కొన్నారు. బాబా నగర్ లో స్థానికులు పడుతున్న డ్రైనేజీ సమస్యలను అలాగే అక్కడున్న స్మశాన వాటిక నుంచి దుర్వాసన, పాములు రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆయన బాబా నగర్ లో పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యను వెంటనే స్థానిక ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. బాబా నగర్ లో డైలీ సమస్య తలెత్తకుండా నూతన పైపులైన్ ఏర్పాటు చేయాలని ఏ ఈ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయిగుర బాలరాజు మైనార్టీ అధ్యక్షులు పసివుద్దీన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందులాల్ మహిళా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కళావతి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ యాదవ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఏకశిల పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు, మహిపాల్ గౌడ్ షేక్ బాషా వీరు ట్రస్మా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎం పికైనారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

*-గద్వాల, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):*

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమా శంకర్



**పెబ్బేరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేశారు.ఉమ్మడి జిల్లా నుంచి 300 క్రీడాకారులు పాల్గొనగా 16 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఉమా శంకర్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అక్టోబర్ 9,10,11తేదీల్లో జరిగే అంతర్ జిల్లా సాయి పోటీల్లో పాల్గొనస్తున్నారు. ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ రవి నాయక్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత




**బాలాపూర్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యతని, అందరూ అలవర్చుకోవాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత అన్నారు. ఆదివారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా కాశీ బుగ్గ ఆలయ పరిసరాలను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, కమీషనర్ రఘు, శానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాసరెడ్డి, గట్టు బాలకృష్ణ, ఆలయ అర్చకులు, జవాన్లు మహేష్ కుమార్, ఎస్ శ్రీనివాస్, ఎస్ విజయ్, ఎం విజయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ రాయుడుకు కడప సేవా రత్న పురస్కారం



**కడప, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** కడప పట్టణం లోని వైయస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు ఆదివారం జరిగిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం మానవత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి అన్నదానం, రక్తదానం, వికలాంగులకు వీల్ చైర్లు, రోడ్ల పైన ఉన్నటువంటి అనాథల అభాగ్యులకు దుప్పట్లు, పంపిణీ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్న కె ఎస్ ఆర్ హరిత ఫౌండేషన్ సేవా సంస్థ సేవలను గుర్తించి కడప సేవారత్న పురస్కారంను పలువురు ప్రముఖులు మెమెంటో షీల్డ్ తో సన్మానించారు. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ హరిత ఫౌండేషన్ చైర్మన్ కదిరి సంజీవరాయుడు యాదవ్ మాట్లాడుతూ కె ఎస్ ఆర్ హరిత ఫౌండేషన్ సంస్థకు వచ్చిన ఈ పురస్కారములు మా సంస్థ సభ్యులకు, దాతలకు, మా సంస్థకు సహాయ సహకారాలు అందించే పెద్దలకు, అంకితమిస్తున్నామన్నారు.

## వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్



**కంటోన్మెంట్, సప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధి మూడవ వార్డు లో లాలషా దర్గా వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మెడికోవర్ హాస్పిటల్ బేగంపేట్ వారి సహకారంతో కారా?నాలో ఆదివారం నిర్వహించిన ఉచిత హెల్త్ చెకప్ క్యాంపును ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి డాక్టర్ల సూచన మేరకు నిర్వాహకులు ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేదలకు ఉచిత హెల్త్ చెకప్ క్యాంపును నిర్వహిస్తున్న మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రఫ్, ముప్పిడి మధుకర్, భాస్కర్ జమిల్, మిర్జాబహి జావిద్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం



**కీసర, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** నవభారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము ఆయనకిచ్చే ఘన నివాళి అని జాతీయ మాల మహానాడు మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం వారం ప్రతీ ఆదివారం జ్ఞానికి ప్రతీకగా ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 130వ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో ముఖ్యతిథులుగా పాల్గొని జ్ఞాన మాల సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ఫలాలన్ని కూడా అంబేద్కర్ రాసిన రాజ్యంగం నుండి అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారన్నారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. దళిత, గిరిజన వేడుకబడిన వర్గాలు అగ్రవర్ణ పేదలు అందరూ ఈ రాజ్యాంగం ద్వారానే ఎన్నో ఫలాలు పొందాలని పేర్కొన్నారు. దేశం ఏకతాటి పై నిలిచి ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలిచిందంటే అది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిననీ తెలిపారు. అంటే అంబేద్కర్ లాంటి మహానీయుడిని ప్రతి నిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. రిజర్వేషన్లు ఎవరివల్ల అనుభవిస్తున్న విషయం కూడా తెలియని వారు ఎందరో ఉన్నారని అలాంటి వారికి తెలియజేయాల్సిన అవసరం మనపై ఉన్నదన్నారు. అంబేద్కర్ ఆశించిన కుల నిర్మూలన జరగాలని ఆశిస్తూ జై భీమ్ తెలియజేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 25 తేదీ తర్వాత జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టబోయే పాదయాత్రను మనందరం కలిసి విజయవంతం చేయాలని కోరారు. తనకు నూతనంగా మేడ్చల్ జిల్లా జాతీయ మాల మహానాడు సంఘం కన్వీనర్ గా పదవి పొందినందుకు రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తనను సన్మానించినందుకు సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించే బాధ్యత మనందరి పై ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాయిబాబ, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి చేన్నయ్య, మాజీ అధ్యక్షులు రూప చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ బీసీ సంఘం అధ్యక్షుడు పోతరాజు రాములు, సభ్యులు చంద్రమౌళి, రాధాకృష్ణ, దుబాయ్ రాజు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర

### త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే పౌర్ణమి నాడు ఏడవ సారి మహా పాదయాత్ర ప్రారంభించి ఆదివారం ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు. వారి యోగక్షేమాలు తెలుసుకోని, తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి ఏడు వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వమ్యం అయ్యామని, ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు, వెంకట్రావు, ఏసీఆర్ఓలు నరేష్, సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



పిఎంసి పరిధిలోని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి శని, మంగళ వారాలల్లో భజన కార్యక్రమం చేపడుతున్నారు. భజన మండలి వారికి త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నందున వారికోసం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్ ఆలయానికి వాటర్ డిస్పెన్సర్ బహూకరించడం జరిగింది. భజన మండలి వారు ధన్యవాదాలు తెలిపారు.

*-మేడిపల్లి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):*

## స్వచ్ఛతాహి సేవ కరపత్రాల పంపిణీ



**తూప్రాన్, 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక పరిధిలో టోల్ ప్లాజా వద్ద గల వే సైడ్ రైతు మార్కెట్ ఆవరణలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, రక్ష సిబ్బంది ఆధ్వర్యంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పరిసరాల్ని శుభ్రం చేయడం జరిగినది. అనంతరం నేషనల్ హైవే వెంబడిగల చీరు వ్యాపారులకు స్వచ్ఛత మీద అవగాహన కల్పించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రక్ష ఎ.ఎస్.వో చరణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో పాఠశాల, కళాశాలలో, టోల్ ప్లాజా, రహదారుల వెంబడి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలియజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత నినాదంతో పరిశు భ్రత అవగాహనను పెంపొందించడం, పరిశుభ్రతను కాపాడుకునేలా సమాజాన్ని ప్రోత్సహించడం, వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడంపై దృష్టి సారిస్తుందని, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకున్నప్పుడే మన ఆరోగ్యంగా ఉంటామని, అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. స్వచ్ఛతా పాటించినప్పుడే భారతదేశం పరిశుభ్రంగా తయారు అవుతుందన్నారు. స్వచ్ఛతా హి సేవా స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, రక్షా ఎ.ఎస్.వో చరణ్ కుమార్, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, అనిల్ కుమార్, ఈశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కును ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి వినాయక నగర్ డివిజన్ తూర్పు ఆనంద్ బాగ్ లో 11 లక్షల తో కొత్తగా నిర్మించిన పార్కును ఆదివారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. చాలాకాలంగా నిరుపయోగంగా ఉన్న ఈ స్థలాన్ని పిల్లలకు పెద్దలకు వయో వృద్ధులకు ఉపయోగ పడుతుందని ఉద్దేశంతో అభివృద్ధి పరిచినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి పార్కులు డివిజన్ పరిధిలో మరిన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మానసిక ఉల్లాసానికి ఆహ్లాదానికి ఆనందానికి పార్కులు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.

## బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం

### సమస్యను పరిష్కరించిన నాయకులకు సన్మానం



**నాగారం, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ గ్రామ పరిధి నుంచి గత ఎన్నో సంవత్సరాలుగా ఉన్న డ్రైన్ సమస్య పరిష్కారించినందుకు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డికి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ లకు ఆదివారం మధ్యాహ్నం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 5,6 వార్డులకు సంబంధించిన చక్రధర్ కాలనీ, గౌరీనాథ్ కాలనీ, వివేకానంద కాలనీ, న్యూలక్ష్మీనగర్ కాలనీ ప్రజలు నాయకులకు సన్మాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు కౌకుట్ల అనంత్ రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, కౌకుట్ల కృష్ణారెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సురేష్ , సుర్వి శ్రీనివాస్ గౌడ్ ను అభినందిస్తూ సన్మానం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో డ్రైన్ సమస్య కారణంగా రోజుల తరబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. దీనిపై స్పందించి బాక్స్ డ్రైనేజీ నిర్మించి దీనికి శాశ్వత పరిష్కారం చూపించినందుకు కాలనీల ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ బాక్స్ డ్రైనేజీ వలన ఈ సంవత్సరం వర్షాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా మా దైనందిన జీవితం సాఫీగా సాగిపోయిందన్నారు.

## వైకుంఠధామంలో షెడ్డు ఏర్పాటు



**మేడ్చల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ వైకుంఠధామంలో గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కంభం వెంకట్ రాజ్ రూ. 3లక్షల నిధుల వ్యయంతో షెడ్డు ఏర్పాటు చేయించినట్లుగా తెలిపారు. గ్రామంలోని ప్రజలు దహన సంస్కారాలు చేసే సమయంలో కూర్చునేందుకు వీలుగా షెడ్డును ఏర్పాటు చేసినట్లుగా వెల్లడించారు. గ్రామంలోని ప్రజలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అన్నారు.

# పేదలకు అందుబాటులో వైద్యం

### అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర ఉచిత మెగా వైద్య శిబిరం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** సామాజిక సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో అమేధ హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె), సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా అమేధ హాస్పిటల్స్ యజమాన్యం వందమందికి పైగా పలు రకాల వైద్య సేవల తోపాటు ఉచిత మందులు, టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో కొంతమేర వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేమితో ప్రజలు ప్రీ డయాబెటిక్, డయాబెటిక్ వంటి రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అమేధ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ పటాన్ చెరు పట్టణంలో హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఇక ముందు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో భాగస్వాములు అవుతామని, గ్రామాలలో ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంవికే ఫౌండర్ రాజయ్య మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్ వైద్యం అంటేనే ఖరీదైనదిగా భావిస్తున్న ఈ రోజుల్లో అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ అట్టడుగు బడుగు జీవులలో వెలుగు నింపుతున్న అమేధ హాస్పిటల్ యజమాన్యాన్ని అభినందించారు. మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) కన్వీనర్, కో కన్వీనర్ అర్జున్, అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధనంజయ్, రాజశేఖర్, చిరంజీవి, సీఐటీయూ నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, అర్జున్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్.. అధికారిగా ఉద్యోగం సాధించిన నాటి పెయింటర్



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** అనేక సంవత్సరాల నుండి పెయింటింగ్ పనిచేస్తూ నేడు ప్రభుత్వ ఉద్యోగిగా నియమితులైన అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామనికి చెందిన సంగు నర్సమ్మ, యాదగిరిల దంపతుల కుమారుడు సంగు మహేష్ యాదవ్. సెప్టెంబర్ 21 న వెలువడిన ఫలితాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా అర్హత సాధించారు. చిన్నప్పటినుండి చదువులో చురుగ్గా ఉండి టెన్త్ ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత కుటుంబ ఆర్థిక ఇబ్బందుల తో చదువు మానేసి హైదరాబాద్ నగరానికి వెళ్లి పెయింటర్ గా పని పనిచేసుకుంటూనే డిగ్రీ మరియు బీఈడీ పూర్తి చేసి ప్రైవేటు కాలేజీలలో టీచింగ్, ట్యూషన్ చెప్పుకుంటూ ఉద్యోగానికి ప్రిపేర్ అయి అనేక ఉద్యోగాలు మిస్ అయిన పట్టు వదలకుండా చదువుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా సంగు మహేష్ యాదవ్ సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# శిథిలావస్థకు చేరుకున్న డిసిపి భవనం

- పురాతన భవనంలో ఇబ్బంది పడుతున్న సిబ్బంది
- కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చాలని వినతి



**అంబర్ పేట, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ రోడ్ లోని ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దశాబ్దాల క్రితం పోలీస్ శాఖ ఇక్కడ భవనాన్ని నిర్మించింది. ప్రస్తుతం ఈ భవనంలో ఈస్ట్ జోన్ డిసిపి,అదనపు డీసీపీ కార్యాలయలతో పాటు రాచకొండ హెడ్ క్వార్టర్స్ కొనసాగుతున్నాయి. అయితే ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని గోడలు, స్లాబు పెచ్చులూడుతుంది. ఈ పరిస్థితుల్లో పెచ్చులూడిన స్లాబ్ లోంచి వర్షాకాలం వర్షపు నీరు కార్యాలయంలోకి వచ్చి చేరుతుంది. దీంతో కార్యాలయాల్లోని ఫైల్ అన్ని తడిసి ముద్దవుతున్నాయి. పలుచోట్ల గోడలు పెచ్చులూడి ఇనుప ఊచలు బయటికి దర్శనమిస్తున్నాయి. ఈ పురాతన భవనంలోనే గత కొన్ని ఏండ్లుగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. భవనం పలుచోట్ల పగుళ్లు తేలి గోడలు పాకురు పట్టి భారీ వర్షాలు పడినప్పుడు కూలిపోయే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త భవనంలోకి మార్చరా..! ఈస్ట్ జోన్ కార్యాలయం కోసం అంబర్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన సిపిఎల్ స్థలంలో పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో కొత్త భవనాన్ని నిర్మించారు. విశాలమైన స్థలంలో ఇక్కడ ఆధునాతనమైన భవనాన్ని నిర్మించి నెలలు గడుస్తున్న అధికారులు ఈస్ట్ జోన్ కార్యాలయాన్ని ఇక్కడికి మార్చడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని పనులు పూర్తయి భవనం అందుబాటులోకి వచ్చిన అధికారులు కార్యాలయాన్ని ఇక్కడికి తరలించడం లేదని వారంటున్నారు. ఇటీవల నగర పోలీస్ కమిషనర్ సైతం భవనాన్ని సందర్శించారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనం నుండి కొత్త భవనంలోకి ఈస్ట్ జోన్ పోలీస్ కార్యాలయాన్ని మార్చాలని పలువురు కోరుతున్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే అవసరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** శారీరక దృఢత్వం అత్మ రక్షణ కోసం కరాటే అవసరమని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.అధికారం ఆర్ 8వ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి అండర్ 14, 17బాలుర బాలికల కరాటే పోటీలు సదాశివపేట పట్టణం గంజి మైదాన్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు.కరాటే పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కరాటేలో మంచి నైపుణ్యం గల శిక్షులు ఉన్నారని వారి శిక్షణలో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు సంపాదించాలన్నారు. ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని ప్రతి విద్యార్థి విద్యార్థినిలు అలవాటు చేసుకోవాలని తెలిపారు. కరాటే శిక్షణలో ఆరోగ్యం శారీరక వ్యాయామం కలుగు తుందని పేర్కొన్నారు. కరాటే మాస్టర్ శంకర్ గౌడ్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అమూల్యమ్మ, కరాటే మాస్టర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ సాయం



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన రాయల సామేలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యులు సహకారంతో రూ.22 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన గ్రామస్తులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ననుబోతు మల్లేష్, రాయల భాస్కర్, తలపాక మహేష్, మందుల మల్లేష్, కంబాల మల్లేష్, తోట కిష్టయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాల పంపిణి



**వరంగల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వరంగల్ నగరం లోని 32 వ డివిజన్ లో ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ ప్రోసిడింగ్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు అనంతరం కార్పోరేటర్ పల్లం పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యాస్ సబ్సిడీ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఇప్పటివరకు గ్యాస్ సబ్సిడీ వస్తున్న వాళ్లు ప్రొసీడింగ్స్ను సంబంధిత రేషన్ డీలర్ల వద్ద తీసుకోవాలని ఇప్పటికీ రానివాళ్లు కార్పోరేటర్ ను గాని ఉర్సు సిఆర్సి భవనంలో సంబంధిత పత్రాలతో కలవ వలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ బైరి కుమారస్వామి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**వేములవాడ, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణానికి చెందిన బూడెంగారి మహేష్ తల్లి మనెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి వెంట కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు నరాల దేవేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, ప్రేమ్ చారి, పోతూ అనిల్ కుమార్, రాకేష్, రఫీక్, పర్వేజ్, ఉమర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు సామాజిక మార్గ దర్శకులు



**తిరుపతి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయులే సామాజిక మార్గదర్శకులు, మహోన్నత మహిమాన్వితులు అని వాకాటి హరికృష్ణ అన్నారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం, తిరుపతి నగర కార్యవర్గం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ పాల్గొన్నారు. ఉద్యోగులు గాండ్ల కులం ప్రతిష్టకై నిత్యం అందుబాటులో ఉండాలని ముఖ్యంగా గాండ్ల కులంలోని ఉపాధ్యాయులు సమాజాన్ని, అనేక రకమైన ఆదర్శవంతమైన జీవితాన్ని సమాజానికి అందించడం జరిగింది,వారి యొక్క సేవలు బహు అమూల్యమైనది అని వాకాటి హరికృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు ఉత్తమమైన జీవితాన్ని ఆచరిస్తూ సమాజంలో మేటి తరాన్ని అందించినవారు వారిని నేడు మనమందరం సత్కరించడం అభినందనీయమని వక్తలు చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా కే.విజయలక్ష్మి సూళ్లూరుపేట, రాజ్యలక్ష్మి గూడూరు,రమేష్ నాయుడుపేట, చెంచు కృష్ణయ్య వెంకటగిరి, ఆర్కాడు మురళి శ్రీకాళహస్తి, కందాటి విజయభారతి వడమాలపేట, గోపాలకృష్ణ ఐతేపల్లి, అనిల్ కుమార్, టి.సి.బాలకృష్ణ,పి. వరలక్ష్మి,పాతలపాటి ప్రసాద్, ఇంజేటి రామకృష్ణారెడ్డి, పన్నూరు మోహనమూర్తి బి వి ఆర్ ప్రసాద్, తిరుపతి తదితరులకు అవార్డులు అందించడమైనది ఈ కార్యక్రమంలో పురస్కారం అందుకున్న వ్యక్తులకి ఉపాధ్యాయులకు ప్రముఖ రచయిత శాకం నాగరాజు విశిష్టమైన పుస్తకాలను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఏజటియూపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ తో పాటు తిరుపతి జిల్లా అధ్యక్షుడు కందాటి రామిశెట్టి, తిరుపతి నగర అధ్యక్షుడు బద్రి జయ కుమార్, తిరుపతి నగర గౌరవ అధ్యక్షుడు పూజారి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మురళి, సంఘ నాయకులు రొంపిచర్ల హరి, చెరుకుపల్లి ఈశ్వరయ్య, దేవరకొండ భాస్కర్, ప్రముఖ రచయిత నాగరాజు, డాక్టర్లు విజయ్, అర్చన , వెంకట ముని ఆర్కాడు మురళి, నారు రెడ్డప్ప, వినయ్, తేజ, గాండ్ల కుల పెద్దలు టిడిపి గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు వేలూరు జగన్నాథం, పేరూరు పద్మాకర్, బాలసుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, సుదీర్, లతో పాటు గిరిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఓదార్చిన తిలక్



**శ్రీకాకుళం, సెప్టెంబరు 29 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజకవర్గంలోని బెల్లుకొల, టెక్కలి,నందిగాం, పెద్దలవునిపల్లి, ప్రతాప విశ్వనాధపురం, గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆదివారం పరామర్శించారు.బెల్లుకోల గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మెన్ మొగిలిపాటి శంకర్రావు ఇటీవల మృతి చెందడంతో మృతిని భార్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని తిలక్ హామీ ఇచ్చారు. టెక్కలికి చెందిన పాత్రికేయుడు ఈశ్వరరావు తల్లి సుశీల, నందిగాంకు చెందిన పాత్రికేయుడు డి.సుధాకర్ తల్లి లక్ష్మీదేవి,పెద్దలవునిపల్లి గ్రామానికి చెందిన ఎఎన్ఎం బసవల కంచమ్మ, ప్రతాపవిశ్వనాధపురం గ్రామానికి చెందిన వాలంటీర్ జయరాం తండ్రి కంచరాన డిల్లేశ్వరరావు ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను తిలక్ పరామర్శించి ఓదార్చారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిరి ఫాల్గుణరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్,సర్పంచులు కనితి నారాయణమూర్తి, తమిరి రాజు, బొడ్డపాటి తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యులు పూడి ఆశ తిరుపతిరావు, మదీనా, బుడ్డ జోగారావు, అంబలి వాసుదేవరావు, పిలక బాబురావు, పిలక చంద్రయ్య, జానీ, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగిన ఫలితం ఉంటుంది

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ లో శ్రమించే తత్వం ఉన్న వారికి తప్పక ఫలితం ఉంటుంది అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తెలిపారు. బిజెపి తరపున ధర్మవరం నుండి పోటీ చేసి మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారి ఆదివారం సొంత ఊరు ప్రొద్దుటూరుకు విచ్చేసిన సందర్భంగా సత్య కుమార్ యాదవ్ కు కూటమి నాయకులు స్వాగతం పలికారు. వాసవీ సర్కిల్ నుండి యర్రగుంట్ల బైపాస్ రోడ్డు, మైదుకూరు రోడ్డు, పుట్టపర్తి సర్కిల్ మీదుగా టిటిడి కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయాన్ని అందించిన ధర్మవరం ప్రజలకు ప్రొద్దుటూరు వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి గా అవకాశం ఇచ్చేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దుటూరులో సామాన్య లారీ డ్రైవర్ కుమారుడిగా జన్మించిన తాను గత 25 సంవత్సరాల క్రితం సామాన్య కార్యకర్తగా బిజెపిలో చేరానని, పార్టీ సిద్ధాంతం మేరకు బిజెపిలో పని చేశానని, పార్టీ ఆదేశించిన ప్రతి పనిని సమర్థవంతంగా పూర్తి చేశానని వివరించారు. బిజేపిలో నిబద్ధతతో పనిచేసే వారికి సరైన గౌరవం లభిస్తుందనేందుకు తానే ఉదాహరణ అని స్పష్టం చేశారు. పేదల జీవితాలలో వెలుగులు నింపాలని లక్ష్యం తో నరేంద్ర మోడీ పని చేస్తున్నారని, భారత్ విశ్వ గురువుగా మోదీ పాలనలో ఎదుగుతోందని, భారతదేశంలో మూడు సార్లు అధికారంలోకి రావడం, మధ్యప్రదేశ్ లో వరుసగా 5 సార్లు, గుజరాత్ లో వరుసగా ఏడు సార్లు గెలుపొందడం భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనమన్నారు. పోలవరం నిర్మాణానికి 12,500 కోట్లు విడుదల, విశాఖ, విజయవాడ మెట్రోకు నిధులు, అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల నిధులు ఇచ్చి ఏపీ అభివృద్ధికి సహకరిస్తోందని తెలిపారు. గత పాలనలో రహదారులు మరియు ఒక్క ఫ్యాక్టరీ లేదని, కెసి స్థిరీకరణ విస్మరించారని, అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాస చర్యలు చేపట్టలేదని విమర్శించారు. జగన్ స్వంత జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేదని, తమ హయాంలో కొప్పర్తి, కాళహస్తి లో పారిశ్రామికీకరణ చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో బిజేపి పార్టీని విస్తృత పరచాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను బిజేపి కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో బిజెపికి విస్తృత పరచాల్సిన అవకాశాలు ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేఎంఎం రాష్ట్ర కోశాధికారి సి.వి.జయలక్ష్మి, బిజేపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కె.ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ, నాయకులు ఎల్లారెడ్డి, పుప్పాల శ్రీనాథ రెడ్డి, బొమ్మన సుబ్బరాయుడు, గీతా మాధురి, బిజేవైఎం నాయకులు బొమ్మన విజయ్, అరకటవేముల పృథ్వీనారాయణ, బిజేపి ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షులు నరేంద్ర రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, సత్య కుమార్ మిత్రులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టేకుల సోమారంలో బిజెపి సభ్యత్వ నమోదు



**వలిగొండ, సెప్టెంబరు 29 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో టేకుల సోమరం గ్రామంలో ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్, జిల్లా సభ్యత్వ ప్రముఖు రాచకొండ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, శ్రీలోజ్ శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్, దయ్యాల వెంకటేశం, మండల కార్యదర్శి ఏదురు గట్ల వెంకటేశం, బీజేవైఎం మండలాధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, పాటీ వెంకటరెడ్డి, పడమటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి శంకర్ రెడ్డి, పైళ్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల పోస్టరు అవిష్కరించిన ఎమ్మెల్యే



**కోరుకొండ, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కోరుకొండ గ్రామం కాపవరం సెంటర్లో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ దేవి నవరాత్రుల 34వ వార్షికోత్సవ మహోత్సవాలు పోస్టర్ని అవిష్కరించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమం లో వారి వెంట జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, దుర్గమ్మ తల్లి ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో దేశ విదేశాల్లో ఉద్యోగాలు

### షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న



**షాద్ నగర్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మైక్రోసాఫ్ట్ కంపెనీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణను ఇచ్చి నేడు దేశ విదేశాలలో చాలామందికి ఉపాధి మార్గాలు చూపించడం ఎంతో గొప్ప విషయం అని షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న అభినందించారు. గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మైక్రోసాఫ్ట్ టెక్ స్కిల్లింగ్ ప్రాజెక్టు డేటా సైన్స్ ట్రైనింగ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ శివ వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాకు ఆయన తెలియజేస్తూ మూడు నెలలపాటు షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఎంతో విలువైన సుమారు మూడు లక్షల విలువైన శిక్షణను ఉచితంగా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇంజనీరింగ్, జనరల్ డిగ్రీ గ్రాడ్యుయేట్ లకు ఉచితంగా 46 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. 46 మందిలో ఇప్పటికే 35 మంది ప్యాకేజీలతో దేశ విదేశాలలో ప్లేస్మెంట్ పొందారని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపాలిటీ సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ద్వారా ఇది సాధించడం ఒక గొప్ప విజయంగా మున్సిపల్ కమిషనర్ వెంకన్న అభివర్ణించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, సెప్టెంబరు 29 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికీ చెందిన గంధమల్ల రామయ్య ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి పిఎన్ఆర్ పౌండేషన్ తరుపున బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పనుమటి మమత నరేందర్ రెడ్డి 10 వేల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ ఫౌండేషన్ నాయకులు మాజి ఎంపీటీసీ చేగూరి గోపాల్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేగూరి జంగయ్య, గంధమల్ల బాస్కర్, రాజమల్లు, నారగోని అశోక్, కలుకూరి బాలనర్సింహ, కాసుల పరమేష్, కలుకూరి వెంకటేష్, చేగూరి నర్సింహ, చేగూరి పెంటయ్య, చేగూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కాప్రా జీహెచ్ ఎంసీ లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డీఈ బాల కృష్ణ, ఈఈ నాగేందర్, కాప్రా సర్కిల్ ఏఈ సూరజ్ ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసారు.

*-కాప్రా, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):*

## నేడు మీకోసం.. ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** సెప్టెంబర్ 30 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## దసరా సెలవుల్లో ఉచిత యోగా తరగతులు

### భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలే చంద్రశేఖర్



**వలిగొండ, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో దసరా సెలవుల సమయంలో విద్యార్థి విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహించడానికి గోకారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దసరా సెలవుల సమయంలో గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ యోగా తరగతులు గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని యోగా వలన మానసిక వికాసం ఉల్లాసంతో పాటు శారీరక శ్రమ వలన విద్యార్థినీ విద్యార్థులకు యోగ పై పూర్తి అవగాహన కల్పిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులు విద్యార్థులు తదితరులు వినియోగించుకోవాలని వారు కోరారు.

## అధ్యక్షునిగా చిట్ల శ్రీనివాస్

### ఆదర్శ పరపతి సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్



**వరంగల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్లో ఆదివారం రోజున ఆదర్శ పరపతి సంఘం 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో సంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, నూతనంగా ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు విలాసాగరం సురేందర్, వంచనగిరి తిరుమల్ పర్యవేక్షణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మరోసారి ఏకగ్రీవంగా సంఘ అధ్యక్షునిగా చిట్ల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులుగా శెంకెషి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి శెంకెషి శ్రీనివాస మూర్తి కోశాధికారిగా ఇటికాల మధు, సహాయ కోశాధికారి మిట్టపల్లి కనకరాజు, ఆర్గనైజర్ శ్యామ్ సుందర్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి తమ వంతు కృషి చేస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు.అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్నేళ్ల ఆదర్శ పరపతి సంగం ప్రయాణం ఎంతో విజయవంతంగా సాగింది. కొత్తగా ఎన్నికైన సభ్యులతో కలిసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ హత్యకు కుట్ర..?



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంటి దగ్గర ఇద్దరు వ్యక్తులు రెక్కీ నిర్వహించడంతో వాతావరణం వేడెక్కింది. స్థానికులకు అనుమానం రావడంతో వారిని మంగళ్ హాట్ పోలీసులకు అప్పగించారు. వీరిని ఇస్మాయిల్, మహ్మద్ ఖాజాగా గుర్తించారు. ఇద్దరి ఫోన్లలో తుపాకులు, బుల్లెట్లు, రాజాసింగ్ ఫొటో ఉన్నాయి. దీంతో రాజాసింగ్ హత్యకు ఏమైనా కుట్ర పన్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు పురస్కరించుకొని చందానగర్ పరిధిలోని న్యూ గుడ్ షెఫర్డ్స్ చెవిటి,మూగ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ లోని స్మిత దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి,మందులు,పేస్టులు, బ్రష్షులు, అందజేసి, దంత సంరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, వినికిడి లోపం పుట్టుకతో లేదా ఎప్పుడైనా రావచ్చునని, ఒకటి లేదా రెండు చెవులలో వినికిడి లోపము సంభవించవచ్చును. అని,వినికిడి లోపం తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉండవచ్చు అని అన్నారు.వినికిడి లోపాలు జరగడానికి ముఖ్య కారణాలు జన్యు శాస్త్రం,వృద్ధాప్యం,పెద్ద శబ్దాలకు గురికావడం.కొన్ని అంటువ్యాధుల వలన, పుట్టుకతో వచ్చే సమస్యల వలన,చెవికి గాయాలు అవడం వలన,



కొన్ని మందులు లేదా వ్యాక్సిన్స్ వలన, వినికిడి లోపం రావచ్చని, శాస్త్రజ్ఞులు చెబుతున్నారని అన్నారు. పరీక్షలో కనీసం 25 డేసీబుల్స్ వినలేదని కనుగొన్నప్పుడు, వినికిడి లోప నిర్ధారణ జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య సమస్యలు మెరుగుపరచడం ద్వారా,సగం వినికిడి లోపాన్ని నివారించవచ్చు. బదిరిలు తమ భావాలను సంకేతాల ద్వారా వ్యక్తపరుస్తారు. మన దేశంలో బదిరిలు అందరూ ఇండియన్ సైన్ లాంగ్వేజెస్, రీజినల్ సైన్ లాంగ్వేజెస్ ఉపయోగించుకొని విద్యను అభ్యసించుచున్నారని పేర్కొన్నారు. బదిరిలకు సానుభూతిని చూపించడం కంటే,చేయూతనందించడంలో వారు ఎంతో సంతృప్తిని పొందుతారు అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఐక్యరాజ్యసమితి వారు ఈ లాంగ్వేజ్ ని గుర్తింపు తేవడానికి ఈ వారాన్ని సైన్ లాంగ్వేజెస్ వారోత్సవంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. బధిరులందరూ ఈ సైన్ లాంగ్వేజెస్ ని ఉపయోగించుకొని ఇష్టపడి కష్టపడి చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకున్నారు. తదనంతరం వారికి పండ్లు, బిస్కెట్లు, అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, అమ్మయ్య చౌదరి, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగారం, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక మధుర జ్ఞాపకాలతో నిండిందని కౌన్సిలర్ పంగ హరిబాబు తెలిపారు. ఆదివారం నాగారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యాసంవత్సరం లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏ.ఎస్.రావు నగర్ లోని హెూటల్ కినరా గ్రాండ్ లో ఒక్కచోట చేరారు. సందడి చేస్తూ ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా సాగింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఉబ్బి తబ్బిబయ్యారు. విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు విజయకుమార్, పెంట్ రెడ్డి, పుష్పలత, దయానంద్ రెడ్డి, జగన్నాధ రావు హాజరయ్యారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించి అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో విల్సన్, పంగ హరిబాబు, ఘణపురం కొండల్ రెడ్డి, ఘణపురం వెంకట్ రెడ్డి, కిష్టన్న గారి నర్సింగ్, శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అయూబ్ బేగ్, కుతుస్ బెగ్, కొండల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లేష్, లక్ష్మణ్ రావు, జావీద్, కిషోర్ గౌడ్, సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం శివ సాయి గార్డెన్ లో జరిగిన పోలీస్ రంగారెడ్డి (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు) పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కుషాయిగూడ హెడ్ మాస్టర్ గా సేవలు అందించిన రంగారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేశాడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఎం ఈ ఓ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల రేపాక (డి)గ్రామంలో గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా శీలం శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ శాఖ మహసభ కి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని చెప్పి ఇప్పుడు కొంతమేరకే చేసి కనీసం పూర్తి స్థాయిలో చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. అదేవిధంగా పంట సహాయాన్ని అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతుందని పండించిన పంటలు కోతలకు వస్తున్నాయి తప్ప సహాయాన్ని అందించడంలో ప్రభుత్వం ఎందుకు జోప్యం చేస్తుందో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం సిపియం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక ఉద్యమాలు



నిర్వహిస్తున్నాం, అయినా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల విషయంలో కూడా పూర్తిగా అలసత్వం వహిస్తూ ఇప్పటివరకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. తక్షణమే పెన్షన్లు విడుదల చేసి పూర్తిస్థాయిలో అందరికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,చిత్తలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయిపేటలో బొడ్డెమ్మ ఉత్సవం



**వరంగల్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయపేట 42వ డివిజన్లో ఆదివారం ఆదర్శనగర్ ఉర్సు రోడ్డులో చీకటి సరోజన నివాసంలో బొడ్డెమ్మ పండుగ నాలుగో రోజు ఘనంగా జరిగినది బొడ్డెమ్మ కార్యక్రమంలో మహిళలు రోజు సాయంత్రము 5 నుంచి 8 గంటల వరకు బొడ్డెమ్మను అలంకరించి నైవేద్యాలు సమర్పించి బొడ్డెమ్మ పాటలతో కోలాటం ఉయ్యాల పాటలు పాడుతూ ఆటలాడుతారు. అనంతరం నిద్రపుచ్చుతారు నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మా నిద్రకూ నూరేళ్లు నీకు వేయి ఎండ్లు పాలిచ్చే తల్లికి బ్రహ్మ వేయిండ్లు నిన్ను కన్నది తల్లికి నిండు నూరేళ్లు నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మా అంటూ నిద్ర పోస్తారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ బొడ్డెమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు చీకటి సరోజన ఇటికాల సంధ్యారాణి చిట్ల ఉషారాణి చిట్ల సంధ్యారాణి మిట్టపెల్లి రమాదేవి పేరాల పుష్ప వంచనగిరి కరుణశ్రీ శంకేసి రమాదేవి ధనలక్ష్మి బంగారి సుమలత కౌటం సరస్వతి శంకేసి చిన్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద గల మత్స్యగిరి కాలనీలో గత కొంతకాలంగా విద్యుత్ వైర్లు లూజు కనెక్షన్ తో ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం తన సొంత నిధుల నుండి 30 వేల రూపాయలతో నాలుగు విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లను సరిచేసి నాణ్యమైన కరెంటు అందేలా ఆదివారం మరమ్మత్తులు చేపట్టారు.

*-వలిగొండ, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):*

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**చోడవరం, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఆదివారం మధ్యాహ్నం చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం బలిజ పాలెం గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నూ కాలమ్మకకు స్వయంగా గ్రామానికి వెళ్లి కె ఎస్ ఎన్ ఎస్. రాజు చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై ఎస్ ఎంపీపీ రావికమతం మండలం పార్టీ అధ్యక్షులు రాజన్న, కొండనాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం



**పెబ్బేరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డిని వారి నివాసంలో హనుమాన్ బొలెరో అసోసియేషన్ తరపున ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ సమయంలో ఆల్కహాల్ సేవించరాదని,రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి, సత్తూరి నాగరాజు గౌడ్,లోకేష్ నాయక్, మక్బుల్,రాజు, శ్రీను, జమదగ్ని, ఎండి వలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహకార సంఘం సమావేశం

### సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి



**తాండూరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం, పాలకమండలి సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశానికి, పాలకమండలి సమావేశానికి సొసైటీ పాలకమండలి సభ్యులు, మండల పరిధిలోని రైతులు సకాలంలో పాల్గొని, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బాలచెలిమి గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

### చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ అధ్యక్షులు మణికొండ వేదకుమార్



**హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ బాల చెలిమి గ్రంథాలయాల నిర్వహణపై కార్యశాల శనివారం ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ సెమినార్ హాలులో చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ అధ్యక్షులు, బాలచెలిమి, దక్కన్ ల్యాండ్ పత్రికల సంపాదకులు మణికొండ వేదకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదకుమార్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషల్ అకాడమీ లక్ష్యాలు, కార్యచరణ గురించి వివరించారు. అందులో భాగంగా సృజనాత్మక కార్యక్రమాల నిర్వహణతో 15 జిల్లాలలో బాల చెలిమి గ్రంథాలయాలు ఏర్పాటు చేశామన్నారు. 100 బాల చెలిమి గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా.రియాజ్ మాట్లాడుతూ రాబోయే గ్రంథాలయ వారోత్సవలలో భాగంగా బాలచెలిమి వారియర్స్ తో ఒక పూట సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. బాలచెలిమి గ్రంథాలయ ప్రాముఖ్యతను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని అన్నారు. డా.బి.వెంకటేశ్వర్లు, ప్రొ.డా.చెకోని రవికుమార్, రచయిత్రి అమరవాది నీరజ, మహా అకాడమీ, డైరెక్టర్ మల్లికార్జున రావు, సంఘ సేవకుడు రాజలింగం ప్రసంగించారు. ఈ కార్యశాలలో బాల చెలిమి రాష్ట్ర కన్వీనర్ గరిపల్లి అశోక్ కుమార్, గ్రంథాలయ కో-ఆర్డినేటర్ ఖైజర్ భాషా పాల్గొన్నారు.

## ఘనంగా వృద్ధుల దినోత్సవం

### చర్చిలో వృద్ధులకు ఘన సన్మానం



**తూప్రాన్, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సిఎస్ఐ వెస్లీ చర్చిలో 60సంవత్సరాల వయసు దాటిన వయో వృద్ధులకు చర్చి పాస్టర్ పి.వసంత్ కుమార్ సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులను సన్మానించేవారు. దేవుని సన్మానించినట్లేనని కుమారులు, కుమార్తెలు తల్లిదండ్రులకు విధేయులుగా ఉంటూ సదాకాలం వారి ఆజ్ఞలను శిరసావహిస్తూ వృద్ధాప్యంలో వారికి వెన్నుదన్నుగా నిలిచి వారి ఆశీర్వాదాలు పొందే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. సమావేశంలో వీణ కుమారి, ఉమెన్ సెక్రటరీ కిరణ్మయి, కమిటీ ఆఫీసర్ బెన్నీ, సంఘ సభ్యుడు సంతోష్ కుమార్, దేవయ్య, ప్రవీణ్ కుమార్, సాయికుమార్, రెబ్కా, చిన్నారులు పాల్గొని విజయవంతం చేశారు.

# రేపు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష విరమణ

### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సిఎంగా తొలిసారి తిరుపతికి వస్తున్నందున అక్టోబర్ 3వ తేది జరిగే వారాహి బహిరంగ సభను ఎన్నికల ప్రచార సభను మించి విజయవంతం చేయాలని జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కమిటీ సమావేశం స్థానిక హోటల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. గత ప్రభుత్వ హయాంలో ప్రపంచవ్యాప్తంగా హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాల్లో వాడే నెయ్యిని జంతుకొవ్వు, పంది కొవ్వు, చేపల నూనె కలగలిపి అపచారం చేసిందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో శ్రీవారికి జరిగిన అపచారాన్ని మన్నించాలని ప్రాయశ్చిత్త దీక్షను పవన్ కళ్యాణ్ చేపట్టారని ఆయన తెలిపారు. తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు అక్టోబర్ 1వ తేది సాయంత్రం తిరుపతికి పవన్ కళ్యాణ్ వస్తున్నట్లు ఆయన చెప్పారు. 1వ తేది సాయంత్రం 3గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు పవన్ కళ్యాణ్ చేరుకుని 4 గంటలకు అలిపిరి పాదాల మండపం చేరుకుని పూజలు నిర్వహించిన తరువాత నడక మార్గాన తిరుమలకు చేరుకుంటారని ఆయన వివరించారు. రెండవ తేది ఉదయం శ్రీవారిని పదిగంటలకు దర్శించుకోనున్నారు. దర్శనం అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించనున్నట్లు ఆయన చెపపారు. మూడవ తేది సాయంత్రం 3గంటలకు వారాహి బహిరంగ సభకు తిరుమల నుంచి బయలుదేరి సభాస్థలికి చేరికుంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేసేందుకు జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాయలసీమ జనసేన కో కన్వినర్ రాందాస్ చౌదిరి తదితరులు పాల్గొన్నారు.



### ప్రాయశ్చిత దీక్షకు మద్దుతుగా కార్యక్రమాలు

పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష విరమణకు ముందు పలు కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా అక్టోబర్ 30వ తేది రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని, అక్టోబర్ 1వ తేదిన ఓం నమో నారాయణాయ అనే మంత్రాన్ని ఆలయాలు, యోగ కేంద్రాల్లో నిర్వహించాలని పార్టీ కోరింది. కాగా అక్టోబర్ 2వ తేది నగర సంకీర్తన,3వ తేది ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయంతం చేసి పవన్ కళ్యాణ్ ప్రాశ్చిత్త దీక్షకు మద్దుగా నిలవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

## శ్రీ చైతన్య కాలేజీలో...
# యాజమాన్యం విద్యార్థి సంఘాల బాహా బాహి

### శ్రీ చైతన్య కాలేజీకి రెండు లక్షల జరిమానా







**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలోని శ్రీ చైతన్య కాలేజీ క్యాంపస్ లో గురువారం ఫుడ్ పాయిజన్ జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వారికి కాలేజీ క్యాంపస్లోనే వైద్యం అందిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి కొందరిని మెరుగైన వైద్య చికిత్స కోసం బయటకు పంపినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు శ్రీ చైతన్య క్యాంపస్ కు చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో కాలేజీ యాజమాన్యం మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయంపై కాలేజీ మేనేజ్మెంట్ స్పందించి కాలేజీలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదంది. విద్యార్థులు వైరల్ ఫీవర్స్ తో బాధ పడుతున్నారని తెలిపింది. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెల్లడించింది.

### శ్రీచైతన్య సిబ్బంది, విద్యార్థి సంఘాలు బాహాబాహీ..

మాదాపూర్ శ్రీచైతన్య కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వార్తలు రావడంతో కాలేజీ క్యాంపస్ లో జీహెచ్ఎంసీ ఏఎంఎచ్ఓ,ఫుడ్ ఇన్సెక్టర్ తనిఖీలు చేపట్టారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని,ఫైర్ సెఫ్టీ లేనికారణంగా కళాశాలకు రెండు లక్షలు జరిమానా విధించారు. ఈ విషయం బహిర్గతం కావడంతో విద్యార్థి సంఘాలు కాలేజీ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టాయి. కాలేజీ క్యాంపస్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, శ్రీ చైతన్య సిబ్బంది వారిని అడ్డుకున్నారు. కాసేపు వీరి మధ్య ఘర్షణ తలెత్తింది. శ్రీచైతన్య కళాశాల సిబ్బంది తమను దుర్భాషలాడారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు.

### కాలేజీకి రెండు లక్షల ఫైన్

శ్రీచైతన్య కాలేజీ క్యాంపస్ ను ఫుడ్సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. కిచెన్ లో ఆహార పదార్థాల సరుకుల శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపారు. కాలేజీ కిచెన్, క్యాంటీన్లో జీహెచ్ఎంసీ అధికారులు తనిఖీలు చేశారు. ఫైర్ సేఫ్టీ, ట్రేడ్ లైసెన్స్ లేని కారణంగా రూ. రెండు లక్షలు జరిమానా విధించారు.

## ఘనంగా ముగిసిన ఎస్జిఎఫ్ జిల్లా క్రీడలు



విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** క్రీడల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంగా గత వారపు రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిసాయి. పటాన్ చెరువు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి అమూల్యమ్మ మాట్లాడుతూ కోకో, వాలీబాల్, కబడ్డీ అంశాల్లో అండర్ 17, అండర్ 14 విభాగాల్లో క్రీడలు నిర్వహించామని తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన జట్లను రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు షర్ఫుద్దీన్, ఆసిఫ్, కిష్టయ్య, రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన వి.శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి నీ శివయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందచేశారు.

## కాంట్రాక్ట్ కార్మికుల నిరసనలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** విశాఖ ఉక్కును పూర్తిస్థాయిలో నడపాలని కాంట్రాక్ట్ కార్మికుల భారీ ర్యాలీ నిర్వహించారు13 26 రోజులుగా కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన దీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేక వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక స్టీల్ ప్లాంట్ శిబిరం నుంచి వడ్లపూడి,కణితి శ్రీనగర్,పాత గాజువాక పెదగంట్యాడ వరకు పాదయాత్ర చేపట్టారు. మంగళవారం నుంచి మూడు రోజులపాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు.

## తిరుమలలో కొండ చిలువ కలకలం



**తిరుమల, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** తిరుమలలో 14 అడుగుల కొండ చిలువ భక్తులను భయాందోళనకు గురి చేసింది. ఎస్వీ మూజియం వద్ద ఉన్న శృంగేరి శంకర మఠంలోకి భారీ కొండ చిలువ ప్రవేశించింది. మఠం నిర్వాహకులు తితిదే ఉద్యోగి భాస్కర నాయుడికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న భాస్కర నాయుడు చాకచక్యంగా కొండ చిలువను పట్టుకున్నారు. అనంతరం దానిని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ



**చౌడేపల్లి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకొన్నారు. ఆదివారంసెలవు రోజు కావడం వల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించి దర్శనమిచ్చారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్పెక్టర్ రాంభూపాల్ తన సిబ్బందితో అమ్మవారిని దర్శించుకొని, కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, రాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.

# హామీల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ హైడ్రామా

### దశాబ్దాల కళల నివాసాలను కూల్చుతాం అంటే సహించేది లేదన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 29 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హైడ్రా వల్ల ప్రజలు భయాందోళనలకు గురైతున్న పరిస్థితి ఏర్పడిందని హైడ్రా అధికారులు ఎప్పుడొచ్చి కూల్చేస్తారోనని బిక్కు బిక్కుమంటున్న పరిస్థుల్లో ప్రజలు ఉన్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు భయపడవద్దు. సమస్యను ఎదుర్కొందాం అంటూ మల్కాజిగిరి నియోజక వర్గం పరిధి ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ ప్రాంతాల్లో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. శంకరయ్య కాలనీ, సింహాద్రి నగర్ ఎన్ఏండిసి కాలనీ శివానంద నగర్, తదితర కాలనీల్లో భయపడుతున్న ప్రజలకు ఆయన భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా ఇండ్లు నిర్మించుకుని, మున్సిపల్ పర్మిషన్లు, రిజిస్ట్రేషన్లు అన్ని విధాల పన్నులు కడుతున్నప్పటి హైడ్రా పేరుతో కూల్చివేతలు చేయడం సమంజసం కాదు అన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని వారి పక్షాన నిలబడి ఎంతవరకైనా పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే సుప్రీం కోర్టు వరకు వెల్తాం ఒక్క ఇల్లును కూడ కూలనివ్వనని చెప్పారు. ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, మొత్తం మల్కాజిగిరి ప్రజల సమస్య అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను గాలికి వదిలేసి అనవసర కార్యక్రమాలు చేస్తోంది అన్నారు.

ఆరు గ్యారంటీ లను అటకెక్కించి ప్రజల దృష్టి మలచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. భయాందోళనతో నిద్ర లేని రాత్రులు గడుపుతూ అనారోగ్యాల పాలవుతున్న పరిస్థితులు వచ్చాయని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వం అంటే ప్రజల కోసం ప్రాజా క్షేమం కోసం పని చేయాలి. కానీ ఆవేదన, సంక్షేమ, శ్రేయస్సును కాల రాయడం భావ్యం కాదు అన్నారు. ఎన్నో కష్టాలు పడి అన్ని అనుమతులు తీసుకొని నిర్మించుకున్న ఇల్లను ఒక్కసారిగా నేలమట్టం చేయడం దుర్మార్గమైన చర్యగా ఎమ్మెల్యే ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలు పడుతున్న అవస్థలు, మానసిక వేదనలు చూసి చాల భాద కలిగింది అన్నారు. ప్రజలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com